గురువారం, తెలంగాణ
08 జనవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఉద్యమకారులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

### జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు



**పాలేరు జనవరి 07( నినాదం):** తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఈ నెల 10 న సూర్యాపేట లో జరిగే మహాసభ విజయవంతం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.బుధవారం జరిగిన ప్రచారంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రభుత్వం ఇస్తానన్న హమీలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు,నాలుగు గదుల ఇంటిని నిర్మించాలని కోరారు.రూ.30 వేల గౌరవ వేతనం ను చెల్లించాలని డిమాండ్ చేశారు.వివిధ డిమాండ్ల సాధన కోసం ఉద్యమ భవిష్యన్ కార్యచరణ ను రూపొందించేందుకు 10వ తేదిన సూర్యాపేట లో భారీ బహిరంగ సభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా సభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులుఎ జగన్, వెంకటేశ్వర్లు, తీగ రాములు, వెంకటేశ్వర్లు, కాకామాను మల్లిఖార్జున్రావు, అంబటి వెంకటేశ్వర్లు, రామనాధం, నాగేశ్వరరావు. పాల్గొన్నారు.

## ఎట్టకేలకు పీహెచ్సీ తరలింపు

### చెరువుమాధారంలో వైద్య సేవలు ప్రారంభం



**పాలేరు జనవరి 07 (నినాదం):** స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎట్టకేలకు చెరువుమాధారం తరలించారు. బుధవారం నుంచి వైద్య సేవలు ప్రారంభించారు. నేలకొండపల్లి సీహెచ్సీ-పీహెచ్సీ లు ఒకే ఆవరణలో ఉన్న వాటిని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను చెరువుమాధారం కు తరలించాలని గతంలో కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.వివిధ కారణాల వలన తరలింపు జాప్యం జరిగింది.మంగళవారం జిల్లా కలెక్టర్ వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.బుధవారం నుంచి చెరువుమాధారంలో వైద్య సేవలు ప్రారంభించాలని ఆదేశించారు.ఈ మేరకు స్థానిక వైద్యులు.సిబ్బంది సామాగ్రిని తీస్కుల్లి వైద్య సేవలు ప్రారంభించారు.ఈ పీహెచ్సీ పరిధిలో చెరువుమాధారం, పైనంపల్లి,మంగాపురం, నేలకొండపల్లి లో సామాగ్రిని తీస్కుల్లి వైద్య సేవలు ప్రారంభించారు.ఈ పీహెచ్సి పరిధిలో చెరువుమాధారం, పైనంపల్లి,మంగాపురం, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం,బుద్దారం ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి.ప్రస్తుతం 19 మంది వైద్యులు,సిబ్బంది చెరువుమాధారం పీహెచ్సీ కి తరలివెళ్లారు.ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్.ఆర్.శ్రావణ్ కుమార్ మాట్లాడారు.ఇక నుంచి చెరువుమాధారంలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఉదయం 9 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. త్వరలోనే అధునాతన సౌకర్యాలతో మరిన్ని సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి నాగమణి డాక్టర్ సన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నం అచ్చమ్మ పార్థీవదేహానికి నివాళులర్పించిన కర్నాటి భానుప్రసాద్



**పాలేరు, జనవరి 07(నినాదం):** నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ స్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాత్రుమూర్తి ఉన్నం అచ్చమ్మ,మరణ వార్త తెలిసి వారి స్వగ్రుహం ముజ్జుగూడెం వెళ్లి ఉన్నం అచ్చమ్మ పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భానుప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల నాయకులు కాశబోయిన అయోధ్య, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## రుద్రగూడెంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**నల్లబెల్లి, జనవరి 7(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సహాయక నిధి (సీఎం ఆర్ఏఫ్) చెక్కులను నేడు పంపిణీ చేశారు. నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం, రుద్రగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజ్మీర తిరుపతి క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల రాజిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారుబుసరి స్రవంతికి.13,500/- రూపాయలు భూక్య అరుణకు,60000 రూపాయలువిలువైన సీఎంఆర్ఎఫ్, సహాయక నిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె కరుణాకర్, మంద లింగారెడ్డి, అంబరగొండ రాజు, గద్దల సురేష్,బయ్య కుమార్,గాదె మహేందర్, సండేసరి బాలరాజు, తూముల రవి, కౌడగాని ఉపేందర్,ఎలుకపెల్లి మధు, గుర్రం వినీత్, రమణ, మల్లారెడ్డి,రమేష్,రాములు, చింటూ రాజు, సారంగపాణి, రాజు, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్ది మేడారంలో జాతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నల్లబెల్లి,జనవరి 7 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నాగరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మద్ది మేడారంలో రాబోయే సమ్మక్కఉసారలమ్మ జాతరను భక్తులకు మరింత సౌకర్యవంతంగా నిర్వహించేందుకు చేపట్టనున్న అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్డబ్ల్యూఎస్ డీఈ దేవేందర్ ,హాజరై అభివృద్ధి పనులకు అధికారికంగా శంకుస్థాపన చేశారు.జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో తాగునీటి సరఫరా, శాశ్వత నీటి సదుపాయాలు, భక్తుల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరచే దిశగా పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ పనులు పూర్తయితే జాతర సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు.ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఈఈ , నిర్మల ఏఈ , ప్రభావతి ,మాట్లాడుతూ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆలయ పూజారి దురుశెట్టి నాగరాజు , ప్రత్యేక పూజలు నిర్వహించి అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తి కావాలని ప్రార్థించారు. మద్ది మేడారం ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో ఆలయ పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ట్రస్ట్ పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలితఉరఘు ఉపసర్పంచ్ , బైరి శోభన, ఎం.వి.పల్లి సర్పంచ్ , ఏడాకుల సరోజనఉసంపత్ రెడ్డి, నాగరాజుపల్లి పంచాయతీ కార్యదర్శి ,విష్ణు , పాల్గొని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరారు. గ్రామ పెద్దలు కర్ధూరి కట్టయ్య,చరణ్ సింగ్, రమేష్ చిరంజీవి,మహిపాల్, హరీష్, కృష్ణవేణి, నర్సయ్యా సుధాకర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బిజెపిని విమర్శించే స్థాయి సిపిఐకి లేదు



**గుండాల, జనవరి 7 (నినాదం):** మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు సోలం సతీష్ మాట్లాడుతూ బిజెపి పార్టీని విమర్శించే స్థాయి సిపిఐ పార్టీది కాదని, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎస్కే. సాహెబ్ కు లేదని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షమ పథకాలు ప్రవేశపెడుతుంటే ఓరువలేని సిపిఐ తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ తిరుగుతుందని విమర్శించారు. అంతే కాకుండా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మండల కేంద్రానికి చెందిన సిపిఐ మండల నాయకుడు ఎస్కే సాహెబ్ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన ప్రజలకు నచ్చి జేజేలు పలుకుతుంటే ఓరువలేని కొన్ని ఎర్రజెండా పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం రావాలని జనం కోరుకుంటున్నారన్నారు. అటువంటి తరుణంలో కొంతమంది నాయకులు బిజెపి ఎదుగుదలను చూసి ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బిజెపి జోలికొస్తే హిందువులే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం క్రీడాకారులకు టీషర్ట్లు పంపిణీ



**దమ్మపేట, జనవరి 7(నినాదం):** మండల పరిధిలోని అంకంపాలెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో శ్రీరామ్ స్టూడియో అధినేత, కాంగ్రెస్ పార్టీ నాలుగవ వార్డు మెంబర్ కూరం నాగేశ్వరరావు, వారి తల్లిదండ్రులైన కూరం గంగులు, మంగమ్మ ల జ్ఞాపకార్థం సుమారు 50 టీషర్టులను అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి చేతులమీదుగా టోర్నమెంట్ నిర్వహణ సభ్యులు క్రీడాకారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వంతుగా క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామ యువకులకు మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా టీ షర్టులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ యువకులు క్రీడల్లో మంచిగా రానించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు వాడే వెంకట్రావు, యువ నాయకులు పైడి సాయికుమార్, సోయం ముత్యాలరావు, కమిటీ సభ్యులు వినోద్, బాలు, చరణ్, నర్సి, నవీన్, భరత్, శ్రావణ్, వెంకట్, విత్తేజ్, శ్రీను, మధు, కమిటీ సభ్యులు, పెద్దలు గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్కు సింగరేణి హాకీ కప్



### • మందమర్రి - బెల్లంపల్లి రన్నరప్



**గోదావరిఖని,జనవరి07 (నినాదం):** వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి కంపెనీ స్థాయి హాకీ క్రీడా పోటీలు జవహర్లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఘనంగా ముగిసాయి. గత రెండు రోజులుగా ఆసక్తికరంగా సాగిన ఈ పోటీల్లో బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో శ్రీరాంపూర్ ఏరియా జట్టు విజేతగా నిలిచింది. మందమర్రిఉబెల్లంపల్లి ఏరియా జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది.ఫైనల్ మ్యాచ్ ముగింపు వేడుకలకు ఆర్జీ-1 జీఎం డి.లలిత్కుమార్, అనిత లలిత్కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతలైన శ్రీరాంపూర్ జట్టుకు సింగరేణి స్థాయి హాకీ ట్రోఫీతో పాటు బహుమతులను అందజేశారు. రన్నరప్గా నిలిచిన మందమర్రిఉబెల్లంపల్లి జట్టును కూడా సత్కరించారు. ఈ సందర్భంగా జీఎం లలిత్కుమార్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా జట్లు అద్భుత నైపుణ్యంతో పోటీపడినట్లు చెప్పారు. గెలుపోటములు సహజమని, క్రీడలు జీవనంలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. శ్రీరాంపూర్ జట్టును కోల్ ఇండియా స్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్ఓటీ జీఎం .చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఏ.సురేష్, డా.ఇ.మనోహర్, అధికారుల సంఘ ప్రతినిధి పెరుమాళ్ల శ్రీనివాస్, డబ్ల్యూఎపీఎస్ అండ్ జీఏ కార్యదర్శి హనుమంతరావు, సీనియర్ పీవో శ్రావణ్కుమార్, లేడీస్ క్లబ్ ప్రతినిధులు, అధికారులు, రెఫరీలు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, వివిధ ఏరియాల హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అధ్వానంగా డ్రైనేజీ వ్యవస్థ..ఇళ్ల ముందు నిలిచిన మురుగు నీరు

**దమ్మపేట, జనవరి 7(నినాదం):** మండల పరిధిలోని గట్టుగూడెం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఎక్కడికక్కడ మురుగు నీరు నిల్వ ఉండి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో తీవ్ర దుర్గందం వెదజల్లుతోందని ఆ గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో డ్రైనేజీలలో నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో మరుగు నీరు నిల్వ ఉండిపోతుందని, దీంతో పలు రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించి డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా పారిశుధ్య పనులు చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.





## వున్నం బ్రహ్మయ్యను పరామర్శించిన కేటీఆర్, కందాళ



**పాలేరు జనవరి 07( నినాదం):** నేలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య మాతృమూర్తి కీ.శే అచ్చమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా.ఈ రోజు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మరియు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి బుధవారం బ్రహ్మయ్య నివాసానికి విచ్చేసి, అచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## సర్పంచ్ పగడాల రమాదేవి చొరవతో తీరిన తాగునీటి కష్టాలు

### హర్షం వ్యక్తం చేస్తున్న అర్బన్ కాలనీ ప్రజలు



**దమ్మపేట, జనవరి 7(నినాదం):** మండల కేంద్రంలోని అర్బన్ కాలనీలో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలకు సర్పంచ్ చోరవతో శాశ్వత పరిస్కారం లభించింది. దశబ్దాలుగా ఉన్న తాగునీటి సమస్యను గుర్తించి శాశ్వతంగా పరిష్కరించేందుకు సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ప్రత్యేక చోరవ చూపి సమస్యను స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ దృష్టికి తీస్కుల్లి ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల ద్వారా బుధవారం దగ్గరుండి తాగునీటి బోరు వేయించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, దశబ్దాల నాటి సమస్యను తీర్చిన పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్నంశెట్టి చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల ప్రసాద్, దేవయ్య తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## దివ్యాంగ యువకునికి ఆర్థికసాయం



**నల్లబెల్లి, జనవరి 7(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన నిరుపేద దివ్యాంగ యువకుడు తోర్పె రంజిత్కు పోషణ, వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. నల్లబెల్లి ఎంఆర్సీ కార్యాలయంలో ఐఈఆర్పీగా పనిచేస్తున్న , సంధ్యారాణి రంజిత్ పరిస్థితిని గమనించి, ఈ విషయాన్ని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , కర్ణకంటి రాంమూర్తి , దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి తన పూర్వ విద్యార్థులైన గీసుకొండకు చెందిన 1997ఉ98 బ్యాచ్ శిష్యుల సహకారంతో ఈ ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో పంతులుపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కూనమళ్ల రాజన్ బాబు, నల్లబెల్లి ఎంఆర్సీ ఎంఐయస్ కోఆర్డినేటర్ ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గురువారం, తెలంగాణ
08 జనవరి 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

## శబరికి పయనమైన అయ్యప్పస్వాములు



**నర్సంపేట, జనవరి 07 (నినాదం) :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో రామాలయంలో అయ్యప్ప స్వాముల దీక్ష లో భాగంగా ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ , ఉపసర్పంచ్ ఉప్పు రాజు, మాజీ సొసైటీ డైరెక్టర్ నీలం సాంబయ్య లు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించి స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. రామాలయ అర్చకుడు శివప్రసాద్ శాస్త్రీ మంత్రోచ్చారణతో పూజలు నిర్వహించారు. ఖానాపురం నుండి వంద మంది మహిళలు పాల్గొని పూజను విజయవంతం చేశారు. అయ్యప్ప స్వాములు శబరీకి పయనం అవ్వడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు తూడికోటి, పొనుగోటి యుగంధర్, పోలోజు రమేష్, తౌడోజు రాము, చేరాల కనుక చారి, మహేందర్, యుగంధర్ , వంచ శ్రీను, దేవులపల్లి రామకృష్ణ, తూడి కుమార్, సంక్రాంతి సురేష్, దేవినేని శ్రీను , కుందన పెళ్లి సుధాకర్, ఉప్పు కిరణ్, అవుడోజు గౌతమ్, తరాల శ్రీను, ఉప్పు చంద్రయ్య మహిళలు పాల్గొని స్వాముల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.

## ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

### ప్రతీ ఫిర్యాదుపై తక్షణ స్పందన

### బాధితులకు సత్వర న్యాయం

### జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు




**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) జనవరి 07.(నినాదం):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 11 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.
ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:**
ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు "నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:**
ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకం

### జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 07.(నినాదం):** జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపథన నిల్పడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ఆకాంక్షంచారు. బుధవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతోపాటు, పేద పిల్లలు విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను కూడా బలోపేతం చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపాల్సిన బాధ్యత ఉపాధ్యాయ సంఘాల పై ఎంతో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమ విద్యను ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రతి మండలానికో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పడానికి సిద్ధమవుతోందని, బాలికల విద్యను పెంపొందించడానికి కేజీబీవీలు మరియు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని, కావున, ఉపాధ్యాయులు కూడా అందులో భాగస్వామ్యమై, ప్రభుత్వ విద్యను ఉన్నత స్థానంలో నిలిపే విధంగా తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న, రవి కిరణ్, తాళ్ల చిన్నయ్య, ఉమేష్ రావు, నర్సయ్య, దత్తు, సత్తయ్య, వినోద్ కుమార్ మొదలగువారు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు సన్మానం



**మల్హార్ జనవరి 07 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం చిన్నతుండ్ల ముద్దు బిడ్డ నూతన సర్పంచ్ గడ్డం క్రాంతి నీ ఘనంగా సన్మానించిన దబ్బాగట్టు మాల సంఘం, బోగే సదానందం,బోగే సంపత్,బంటు రాజేష్,రెవెల్లి గట్టయ్య,రెవెల్లి సుకుమార్,రెవెల్లి రాములు,కండికొండ మల్లేష్,రమేష్ బోగే రవీందర్ కండికొండ శ్రీను, నర్సయ్య పాల్గొన్నారు

# కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

### ఆహ్వానించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

**చెన్నూర్ జనవరి 7(నినాదం):** చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు బీజేపీ పార్టీ నుండి మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బత్తుల సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ రాజేష్ తో సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరికలు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు నేను ఎమ్మెల్యే అయ్యాక చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తానని నన్ను గెలిపించుకున్నారు నియోజకవర్గంలో చాలా చోట్ల అభివృద్ధి పనులు చేసుకున్నాము కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాము 50 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి పవర్ ప్లాంట్ లో నూతన 850 మెగా వాట్ల ప్లాంట్ కు భూమి పూజ చేసుకుంటున్నాము నేను ఎమ్మెల్యే అయ్యాక సింగరేణిలో 80 శాతం స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చూస్తున్నాము కాంగ్రెస్



ప్రభుత్వం వచ్చాక అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాము దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం ఇవ్వడం జరిగింది 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. మనం అర్హులందరికీ కార్డులు ఇచ్చుకున్నాము సర్పంచ్ లకు 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తాము వారం రోజుల్లో ప్రొసీడింగ్ కాపీలు తీసుకొని గ్రామాల్లో అభివృద్ధి చేసుకోవాలి మున్సిపాలిటీలో స్మశానవాటికలు లేక



ఇబ్బందులు పడ్డారు నేను గెలిచాక నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో స్మశానవాటికలు ఏర్పాటు చేస్తున్నాము. చెన్నూరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో అందరూ వచి తమ వ్యాపారాలు చేసుకోవాలి. పట్టణం అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాను. సుమారు 40 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసుకున్నాము ప్రతీ కార్యకర్త మంచిగా పని చేసి ఎన్నికల్లో మన పార్టీ నాయకులను గెలిపించుకోవాలి అని అన్నారు.

## నారక్కపేట పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నల్లబెల్లి,జనవరి 7 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నారక్కపేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడగా, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు, వివిధ ఆటల పోటీలు నిర్వహించగా గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. రంగురంగుల ముగ్గులతో పాఠశాల ప్రాంగణం మరింత అందంగా మారింది. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను చాటే విధంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దండం సంపత్ , ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, పండుగలు మన సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పాఠశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో సాంస్కృతిక విలువలు, సామాజిక అవగాహన



పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడి టీచర్లు పాల్గొని విద్యార్థులనుప్రోత్సహించారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు గుండెబోయిన సదానందం ఉపాధ్యాయులు , కుమార్ , శ్రీమతి శ్రీలత , వేణుగోపాల్ సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వేడుకల ముగింపులో పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి, విద్యార్థులు, గ్రామ ప్రజలు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆన్‌లైన్ మోసాలపై.. ప్రజలకు అవగాహన



**నల్లబెల్లి, జనవరి 7(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్ పాల్గొని ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోవర్ధన్ మాట్లాడుతూ, ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలు విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఫోన్ కాల్స్, మెసేజ్ లింకులు, ఓటీపీలు, నకిలీ యాప్‌లు, లాటరీలు, ఫేక్ ఆఫర్లు, బ్యాంక్ పేరుతో వచ్చే కాల్స్ ద్వారా మోసాలు జరుగుతున్నాయని వివరించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం పిన్, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోకూడదని స్పష్టం చేశారు. బ్యాంకులు లేదా ప్రభుత్వ సంస్థలు ఫోన్ ద్వారా ఈ వివరాలు అడగవని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా, ముందుగా వాటి నిజానిజాలను తెలుసుకోవాలని, అవసరమైతే సంబంధిత బ్యాంకును లేదా పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలు సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకుని తమ ఆర్థిక భద్రతను కాపాడుకోవాలని ఎస్ఐ గోవర్ధన్ కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే పూర్తవుతాయి

### • సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, జనవరి 7 (నినాదం):** మిర్యాలగూడ పట్టణం గుండా వెళ్తున్న కోదాడ-జడ్చర్ల ఎన్ హెచ్ ఉ167 రోడ్డు విస్తరణ పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నాయని మిర్యాలగూడ పట్టణంలో విస్తరణ కు అడ్డుగా భవనాలను వెంటనే కూల్చాలని యజమానులను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. బుధవారం కార్యాలయం నుండి జారీ చేసిన ప్రకటనలో మిర్యాలగూడ పట్టణంలో ఒక కిలోమీటర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరగనున్నాయన్నారు. గణేష్ మార్కెట్ నుండి రాజీవ్ చౌక్ వరకు 90 అడుగులు, రాజీవ్ చౌక్ నుండి సుధా బ్యాంక్ వరకు 84 అడుగుల వెడల్పుతో ఫోర్ లేన్ బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, ఫుట్‌పాత్‌లు, డ్రైనేజ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. హైవే ప్రాజెక్టుకు సంబంధించి రూ.54 కోట్ల భూసేకరణలో భాగంగా రూ.44 కోట్లు 205 మంది భవనాలు, దుకాణాలు పోయిన వారికీ ఇప్పటికే నష్టపరిహారం చెల్లించామన్నారు. మిగిలిన 55 మంది లబ్ధిదారులు సబ్-కలెక్టర్ కార్యాలయంలో తమ డాక్యుమెంట్లు సమర్పించి పరిహారం పొందవలసిందిగా కోరారు. సబ్-కలెక్టర్ కార్యాలయం నుండి రెండవ 3ఇ నోటీసు జారీ చేశామని, ఇచ్చిన 60 రోజుల గడువు కూడా ముగిసిందన్నారు. షాపులు, ఇళ్ల యజమానులు అందరూ స్వచ్ఛందంగా ఖాళీ చేసి కూల్చేందుకు సహకరించాలని



కోరారు. రోడ్డు విస్తరణలో అడ్డమున్న భవనం కూల్చే సమయంలో రోడ్డుకు అవసరమైన స్థలాన్ని వదిలి సెట్ బ్యాక్ పాటిస్తూ వెనక్కి కట్టుకోవాలన్నారు. మున్సిపల్ అనుమతి కూడా సెట్ బ్యాక్ ఉన్నప్పుడే ఇవ్వబడుతుందన్నారు. అందరూ ఎన్హెచ్ ఉ167 రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని కోరారు. వారి వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆత్మీయ అభినందన సభలో మాజీ ఎమ్మెల్యే

### కేటీఆర్ ఆత్మీయ అలింగనం..



**దమ్మపేట, జనవరి 7(నినాదం):** ఖమ్మం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బుధవారం నిర్వహించిన ఆత్మీయ అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులను కేటీఆర్ అభినందించారు. ఈ సభలో ప్రత్యేక ఆకర్షణగా అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయనకు కరచాలనం ఇచ్చి, ఆత్మీయంగా అలింగనం చేసుకొని నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం మెచ్చా నాగేశ్వరరావు చేస్తున్న కృషిని కేటీఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ముఖ్య నేతలు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసిన బిజెపి మండల నాయకులు



**చింతపల్లి, జనవరి 7 (నినాదం):** మండల బీజేపీ అధ్యక్షుడు సముద్రాల నాగేష్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు బీజేపీ జాతీయ నాయకులు,మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను బుధవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, కార్యకర్తల సమస్యలు, రాబోయే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ మరింత చురుకుగా పనిచేయాలని ఈటల రాజేందర్ సూచించారు. పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుక్కడపు రామ కృష్ణ, నాళ్ళ శివకుమార్, వార్డు సభ్యుడు మాసని సైదులు, తదితరులు ఉన్నారు.

## నర్సంపేట -మేడారం జాతరకు బస్సులు ప్రారంభం



**నర్సంపేట జనవరి7 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి మేడారం జాతర సమ్మక్క సారాలమ్మ తల్లుల దర్శనం కొరకు గద్దెల వరకు బస్సును డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మ ప్రారంభించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ ప్రయాణికుల సంఖ్యను బట్టి నర్సంపేట బస్టాండ్ నుండి బస్సులను నడిపిస్తామని తెలిపారు. భక్తులు ఆర్ టీసీ బస్సు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ వీరారెడ్డి, గ్యారేజ్ సిబ్బంది, డిపో ఉద్యోగులు, మేడారం జాతర భక్తులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
08 జనవరి 2026

## మెప్మా ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాలపై అవగాహన



**జమ్మికుంట, జనవరి 7 (నినాదం):** అమ్మకు అక్షరమాలపై ఆర్పీలకు, ఓబీలకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా టిఎంసి మల్లీశ్వరి సిఆర్పిలు అరుణ, శోభరాణిలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లో అక్షరాస్యత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఏ విధంగా చదివించాలి అనే అంశంపై ప్రతి ఒక్కరికి విశదీకరంగా వివరించారు. విజ్ఞానం, వివేకం తెలుసుకోవాలని, నవసమాజ స్థాపనకు భాగస్వామ్యం కావాలని వారు అన్నారు. మహిళలు చదువుకుంటేనే ప్రతి ఇల్లు చదువుకుంటుందన్నారు. అక్షరాస్యత, ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యనత కీలకమైనవి, ఇవి ఉంటేనే నేటి ఆధునిక సమాజంలో మనిషి మనుగడ సుఖంగా సాగుతుందన్నారు. వివిధ కారణాల వల్ల 15 సంవత్సరాలు, ఆ పైబడిన చదువుకొని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు, కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. చదువు నేర్చుకున్న వారికి సర్టిఫైట్ ఇవ్వబడుతుందన్నారు. తద్వారా పై చదువుకు కొనసాగించవచ్చున్నారు. వయస్సు దాటిపోయింది ఇప్పుడు చదువు వస్తుందా...? ఇప్పుడు అవసరమా ..? అనుకొనే వయోజనులలో ఏ వయసులోనైనా చదువు వస్తుందన్నారు. ఇది మనమే వారికి చెప్పే విధానంలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## మండల ఫోటో వీడియో గ్రాఫర్ నూతన కార్యవర్గం ఎన్నిక



**వెల్గటూర్, జనవరి 07(నినాదం):** మండలంలో బుధవారం వెల్గటూర్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ఎన్నిక, ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి వెల్గటూర్ మండల సీనియర్ సభ్యులు బండారి సహదేవ్, పురాణం సంపత్, పాస్తం సురేష్,తిప్పర్తి సీతారాములు హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.నూతన కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షులుగా వేముల ఉదయ్,ప్రధాన కార్యదర్ పొరండ్ల వెంకటేష్,కోశాధికారి ఉపారపు నాగరాజు,ఉపాధ్యక్షులు: పాక శ్రీకాంత్,ప్రచార కార్యదర్శి కొత్త రాజేష్, డైరెక్టర్ల రమేష్,తిరుపతి,మూర్తి లు ఎన్నికయ్యారు.నూతన అధ్యక్షులు వేముల ఉదయ్ మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి, ఫోటోగ్రాఫర్ల ఐక్యతకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారుకార్యక్రమంలో మండలంలోని ఫోటోగ్రాఫర్లు, అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహన ఛోదకులలకు అవగాహన కార్యక్రమం

**జిల్లా రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసుల ఉమ్మడి నిర్వహణ కార్యక్రమం**



**కరీంనగర్, జనవరి 7(నినాదం):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా 7వ రోజున, జిల్లా రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసుల ఉమ్మడి నిర్వహణలో రహదారులపై మితిమీరిన వేగంతో నడుస్తున్న వాహనాలతో పెద్ద మొత్తంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యం లో వాటిని నియంత్రించడానికి బుధవారం రోజున కరీంనగర్ రామగుండం స్టేట్ హైవే యస్.హెచ్ 1పై వాహనాల ఛోదకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడపడం చట్ట రీత్యా నేరము శిక్షర్హమే కాదు, ప్రాణాంతకం కూడాననే చట్ట నిబంధన ను వాహనాల ఛోదకుల కు తెలియ జేయడం జరిగింది. ఉదయం పది గంటల నుండి రెండు గంటల వరకు రేణి గుంట టోల్ ప్లాజా కన్నా ముందు నుస్తులా పూర్ దగ్గర స్టేట్ రహదారి పై జరిగిన ఈ తనిఖీలో మితిమీరిన వేగము తో పయనించిన పది వాహనాల కు ఫైన్ విధించడం తో పాటు అధిక వేగ నియంత్రణపై అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్పి.పురుషోత్తం, ఆర్.టి.ఏ. మెంబర్ పడాల రాహుల్, డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి, రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డి నేటర్ డాక్టర్ నీలం సంపత్,ట్రాఫిక్ యస్.ఐ. ఆఫ్ పోలీస్ సురేష్ వర్మ తో పాటు, రవాణాశాఖ, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్జీ-3లో నూతన జీఎం బాధ్యతలు స్వీకరణ



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 07(నినాదం):** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-3 ఏరియా నూతన జీయంగా సుంకర మధుసూదన్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఆర్జీ-3 జీయంగా విధులు నిర్వహించిన ఎన్.సుధాకర్ రావు డిసెంబర్ 31న పదవీ విరమణ పొందగా అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జీయం కొలిపాక నాగేశ్వరరావు ఏరియా ఇంఛార్జి జీయంగా వ్యవహిరించారు. ఈ క్రమంలో యాజమాన్యం రామగుండం రీజియన్ సేఫ్టీ జీయంగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ ను ఏరియా జీఎంగా పదోన్నతి కల్పించింది.విధుల్లో చేరిన నూతన జీయంకు ఏపీఏ జీయం నాగేశ్వరరావు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.

# చెన్నూరు పట్టణ బీజేపీలో చేరికలు

**జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేరికలు**



**చెన్నూర్, జనవరి 7(నినాదం):** మంచిర్యాల్ జిల్లా చెన్నూరు పట్టణం లోని 5 వ వార్డు నల్లగొండ పోచమ్మ వీధి స్థానిక బి ఆర్ఎస్ ఎస్ సి సెల్ స్టేట్ సెక్రటరీ మరియు మంచిర్యాల జిల్లా ఎమ్మార్ పీఎస్ అధ్యక్షులు తగరం మధు రాజ్ పట్టణ బీజేపీ అధ్యక్షులు తుమ్మ శ్రీపాల్ అద్యక్షతన జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ మరియు వారికి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానం పలికారు మరియు తనతో పాటు అక్కడ దాదాపు గా 50 మందిని పార్టీ లో చేర్పించడం జరిగింది. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన మధు రాజు మాట్లాడుతూ దేశంలో కరోనా కష్ట కాలంలో దేశ ప్రజలదరికీ ఉచిత టీకా పంపిణీ చేసి రక్షంచింది మోడీ ప్రభుత్వం అని చెప్తూ దేశ అభివృద్ధి ఒక్క బీజేపీ తోనే సాధ్యం అని పార్టీ చేరడం జరిగింది అని మరియు చెన్నూరు పట్టణం లో బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాను అని చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు దేశం ఇంత గా అభివృద్ధి చెందుతుంది అంటే నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం వల్లనే అని చెప్తూ పట్టణ ప్రాంతాల్లో ఈ రోజు ఏదైతే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటే అది కేంద్ర ప్రభుత్వం నిధులతో అని ఈరోజు చెన్నూరు పట్టణ బీజేపీ లో తగరం మధు రాజు మరియు వారి అనుచరగణం తో చేరడం బీజేపీ పార్టీ చేస్తున ఆభివృధి పనులను చూసి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ , మాజీ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్,కొండపాక చారి రత్న లక్ష్మనారాయణ,మంత్రి రామయ్య , కాశెట్టి నాగేశ్వర్ ,తలారి రాజు,ఏతం శివకృష్ణ ,వెంకటేష్,వెంకట్,సతీష్ ,మరియు తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన పలివెల ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు



**మునుగోడు, జనవరి 7(నినాదం):** మునుగోడు మండలం,పలివెలకు గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయాలని నూతన పాలకవర్గ సభ్యులు మునుగోడు ఎంపీడీవో కార్యాలయంలో,బుధవారం ఎంపీడీవో యుగంధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన, పలివెల ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు, వార్డు సభ్యులు. అనంతరం వారు మాట్లాడుతూ, అప్పటి గత సర్పంచి గజ్జల బాలరాజు గౌడు నిధులను దుర్వినియోగానికి పాల్పడ్డారని ప్రస్తుతం ఉన్న కార్యదర్శి ఇంటి పన్నుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని వీరిపై పూర్తి విచారణ చేసి డబ్బులు రికవరీ చేయాలని అదేవిధంగా అగ్రికల్చర్ ల్యాండ్, నాన్ అగ్రికల్చర్ చేయకుండా గ్రామపంచాయతీలో రికార్డులో ఎక్కించారని ఆ విధంగా చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. మాజీ సర్పంచి గజ్జల బాలరాజు గౌడ్ నిధులు దుర్వినియోగం చేసినందుకు, అతనిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని చేస్తున్నామని, పూర్తి విచారణ చేయకపోతే అన్ని ప్రభుత్వ కార్యాలయం ఎదుట మౌన దీక్షలు చేపడతామని అన్నారు. దీనిపై అన్ని పార్టీలు కచ్చితంగా స్పందిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు రాగానే వెంటనే విచారణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తుల వెంకన్న, ఆనగంటి కృష్ణ, బత్తుల ప్రవీణ్, గోసుకొండ మల్లేష్, నాయకులు కొండూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లను గిరిజన సాంప్రదాయ రీతిలో పునఃప్రతిష్ట




**• ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేకపూజలు**



**గోదావరిఖని, జనవరి 07(నినాదం):** మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర తరహాలో కోల్ బెల్ట్ ప్రాంతంలో ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు. గోదావరిఖని గోదావరి నది తీరంలో ఏర్పాటుచేసిన సమ్మక్క సారలమ్మ గద్దెలను ఆయన సందర్శించారు. పునర్ నిర్మించిన మూల వాసుల ప్రాంగణాలకు ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. కోయ పూజారులు అమ్మవార్లను గిరిజన సాంప్రదాయ రీతిలో పునఃప్రతిష్టించారు. కాంగ్రెస్ పాలనలో ఆలయాలు, సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలకు సమ్మక్క సారలమ్మ జాతరను చేరువ చేసేందుకు సింగరేణి యాజమాన్యంతో పాటు కార్పొరేషన్, ఎన్టిపిసి, ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యాలు సహకరించినట్లు ఆయన చెప్పారు. పారిశ్రామిక ప్రాంత ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకునేందుకు వీలుగా ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సింగరేణి కార్మికుల తోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షంచారు. రానున్న కాలంలో సమ్మక్క, సారలమ్మ గద్దెలను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అందించనున్నట్లు రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు. జాతర సమయంలో భక్తులు సంయమనం పాటించి మొక్కులు చెల్లించాలని ఆయన కోరారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు, కార్పొరేషన్ అధికారులు, జాతర కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన





**మంథని టౌన్, జనవరి 07 (నినాదం):** రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణకై బుధవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,ఎగ్లాస్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18సంవత్సరాల లోపు వారు డ్రైవింగ్ చేయవద్దని, రాష్ డ్రైవింగ్ చేయవద్దని హెల్మెట్ ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే వీడియోలు తీయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్తే బ్రతికే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణలో ప్రతిరోజు సుమారు 20 ప్రమాదాలు జరిగి చనిపోతు న్నారని చాలామందికి రోడ్డు ప్రమాదాల ద్వారా అంగవైకల్యం కలుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థుల చేత సమిష్టిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ సభ్యుడు మంథని సురేష్, పీడీ డా. దొమ్మటి రవి, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కుక్కలను అరికట్టాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 7 (నినాదం):** గోపాల్ పేట మండలం పోలికేపాడు గ్రామంలో కుక్కల బెడదను అరికట్టాలని గ్రామ సర్పంచ్ నక్క బంగారయ్య, ఉపసర్పంచ్ వనమోని జంపన్న లు కోరారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్యను మర్యాదపూర్వకంగా పూల బోకే అందజేసి కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కుక్కలు అధికంగా అయ్యాయని, దీనివల్ల పిల్లలు, వృద్ధులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. రాబిస్ వ్యాధి ఉన్న కుక్కలు ఎక్కువగా గ్రామంలో సంచరిస్తున్నాయని, అంగన్వాడి కేంద్రాలకు చిన్నపిల్లలు వెళ్లాలంటే భయపడుతున్నారని వారు గుర్తు చేశారు. ఏ వీధిలో చూసిన కుక్కలు స్వైరవిహారం చేస్తూ ప్రజలపైకి వెళు న్నాయని, ద్విచక్ర వాహనాలకు అడ్డువెల్లి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వారి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కూడా కుక్కలు ఉంటున్నాయని, దీనివల్ల పనుల కోసం పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆందోళన చెందుతున్నారని వారు చెప్పారు. వెంటనే కుక్కలను గ్రామం నుండి తరలించే కార్యక్రమాన్ని చేపట్టాలని వారు అదనపు కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఎండి.గౌస్ వడ్డేమాన్ వెంకటస్వామి, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## రైతులు బ్యాంకుల పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**లీడ్ బ్యాంక్ మేనేజర్ రాంగోపాల్**






**నిర్మల్ ప్రతినిధి, జనవరి 07 (నినాదం):** రైతులు బ్యాంకులు అందించే పథకాలు, రాయితీలు ఉపయోగించుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ అన్నారు. బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో, పట్టణంలోని ప్రాంతీయ కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘంతో, బ్యాంకు, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డీఎం రామ్ గోపాల్ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి సహకారం అందించేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయనీ పేర్కొన్నారు. రైతులందరూ బ్యాంకులకు వెళ్లి తమకు ప్రభుత్వాలు అందించే ఆర్థిక సంబంధ పథకాలు, రాయితీ పథకాలు, ఇతర పథకాల గురించి వివరాలు అడగాలన్నారు. బ్యాంక్ అధికారులు సైతం క్షత్రస్థాయిలో గ్రామాల్లో రైతులకు ప్రభుత్వ పథకాలు, రుణాలపై అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, టిజిబి ప్రాంతీయ మేనేజరు నవీన్ కుమార్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, టిజిబి మేనేజర్ విలాస్, రైతులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 8 జనవరి 2026


## సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**అల్వాల్, జనవరి 6( నినాదం) :**
సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు జనవరి 11 ఆదివారం తోట పెంటా రడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ నార్ల సురేష్ తెలిపారు. సమయం 9 నుండి 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్రి మమత రాజశేఖర్ రెడ్డి నీ ఆహ్వానించిన డాక్టర్ నర్ల సురేష్ అన్నారు. డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ నర్ల సురేష్ వెల్లడించారు ఎక్కడైతే మహిళా మణులు సంతోషంగా సామూహికంగా ఆధ్యాత్మిక వేడుకలను జరుపుకుంటారు అక్కడి ప్రాంతవాసులకు అమ్మవారి ఆశీస్సులు అమితంగా ఉంటాయని అన్నారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళా ప్రోత్సాహ బహుమతి ఉంటుందని పోటీల గెలిచిన వారికి మొదటి బహుమతిగా 5000 ఒక రూపాయి ద్వితీయ బహుమతిగా 3000 ఒక రూపాయి తృతీయ బహుమతిగా 2001 రూపాయి చెక్కులు అందజేస్తున్నానని డాక్టర్ నర్ల సురేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సత్తన్న, శ్రీనివాస్, సులోచన, సరిత, వర్ష, శ్రీదేవి, శారద, వంశీ ,విజయ్, పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 6 (నినాదం):**
మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ గారి ఆధ్వర్యంలో,మన ప్రియతమ నాయకులు మైనంపల్లి హను మంతన్న పుట్టినరోజు సందర్భ ంగా మౌలాలి దర్గా వద్ద న్యాజ్ నిర్వహణ. సెర ఎక్కించడం జరుగుతుంది. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి లక్ష్మకాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్ ,గుండా నిరంజన్ ,పిట్టల శ్రీనివాస్, జి ఎన్ వి సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్,పిట్టల నాగరాజు,డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ సత్యమూర్తి, సంతోష్ రాందాస్ ముదిరాజ్, బాల్ రాజ్ యాదవ్,ఆగమయ్య,ఆశా,రోజా రమణి,ఉమా మహేశ్వరి, సయ్యద్ బాబు షకీల్ తదితరులు పాల్గొన్నారు

## 108 సేవలను సద్వినియోగం చేసుకోండి

### -జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ సాహిద్

### -108 అంబులెన్సులను ఆకస్మిక తనిఖీ



**కల్వకుర్తి, జనవరి 7 (నినాదం):**
జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నడపబడుతున్న 108 అంబులెన్స్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ సాహిద్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండల కేంద్రంలోని వెల్దండ, ఊరుకొండ అంబులెన్సును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని పరికరాలు వాటి పనితీరును మందులను రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాల్ సెంటర్ నుంచి ఎమర్జెన్సీ కాలు వచ్చిన వెంటనే సిబ్బంది అప్రమత్తంగా ఉండి వెంటనే బయలుదేరి బాధితులను ప్రమాదవస్థలి నుంచి ఆసుపత్రికి తరలించాలన్నారు. ప్రతి ఒక్కరు ఎవరికైనా ఎమర్జెన్సీ ఉన్నచో 108 నెంబర్కు కాల్ చేసి ఉచితంగా అంబులెన్స్ సదుపాయాన్ని పొందగలరని అనవసరంగా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి డబ్బులు వృధా చేసుకోవద్దని పేర్కొన్నారు. కల్వకుర్తి, వెల్దండ, ఉరుకొండ మండల కేంద్రాల్లోని, మండల పరిసరల ప్రజలందరు కూడా 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈఎంఈ శ్రీనివాసులు, సిబ్బంది శ్రీనివాసులు, మహేష్, రమేష్, ఎల్ల స్వామి, సాయిబాబా, సిబ్బంది ఉన్నారు.

## జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు కల్వకుర్తి విద్యార్థి ఎంపిక

**కల్వకుర్తి, జనవరి 7 (నినాదం) :**

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని బచ్పన్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ తిషా పేర్కొన్నారు. బచ్పన్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న ఉమర్ ఫారుక్ జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10 నుండి 14 వరకు గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ లో జరిగే సబ్ జూనియర్ ఖో ఖో టీలలో ఉమర్ పార్క్ తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని వారన్నారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. ఆటలు ఆడడం వల్ల శారీరక వ్యాయామం తో పాటు ఏకాగ్రత పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు. చిన్న వయసులో జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన ఫరూక్ కుమార్ ని పలువురు క్రీడాభిమానులు క్రీడాకారులు తల్లిదండ్రులు అభినందించారు.

## ఢిల్లీలో కాలుష్యానికి తోడు చలి తీవ్రత

**న్యూఢిల్లీ,జనవరి7(నినాదం):** ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. చలి తీవ్రత కూడా పెరిగింది. బుధవారం ఉదయం, మధ్యాహ్నం దట్టమైన పొగమంచు కురవడంతో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ని జారీ చేసింది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 336 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. నెహ్రూ నగర్లో ఎక్యూఐ 360 స్థాయిలు నమోదయ్యాయి. 21 పర్యవేక్షణా కేంద్రాల్లో ఎక్యూఐ స్థాయిలు వెరీ పూర్, 14 కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి పేర్కొంది.

# మున్సిపాలిటీలలో బిజెపిని గెలిపిస్తే అభివృద్ధి చూపిస్తా

### -జమ్మికుంట కాలేజ్ స్టేడియానికి రూ 6.5 కోట్లు నిధుల మంజూరు

### -ఎయిర్ పోర్టు తరహాలో రైల్వే స్టేషన్ ఆధునీకరణ

### -కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్





**జమ్మికుంట, జనవరి 7 (నినాదం):**
హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ లలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కళాశాల స్థలంలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి రూపాయలు 6.5 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కాలేజీ స్థలాన్ని పరిశీలించారు. సింథటిక్ స్టేడియం నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కళాశాల ప్రిన్సిపల్ సిబ్బందితో సమావేశమై వారి సూచనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల మాదిరిగా మోదీ ప్రభుత్వం కాగితాలకు పరిమితం కాదని వెంటనే టెండర్ ప్రాసెస్ స్టార్ట్ చేసి పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కళాశాలకు సంబంధించిన స్థలం కబ్జా చేశారని కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తానని పేర్కొన్నారు. ఇటీవల జమ్మికుంట తో పాటు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు మూడు కోట్ల రూపాయల విలువైన మెడికల్ ఎక్విప్మెంట్స్ ను అందజేయడం జరిగిందని కుల సంఘాలకు గుడి కోసం బడి కోసం నిధులు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజలు ఓట్లు వేయడం వల్లనే ఎంపీగా గెలిచానని కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ ను ఏర్పోర్ట్ తరహాలో ఆధునికరిస్తానని అదేవిధంగా జమ్మికుంట మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే నాయిని చెరువును పర్యటక కేంద్రంగా మార్చడంతో పాటు బోటింగ్, పార్కు సౌకర్యం కల్పించడంతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయా పైసా లేదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆ బాధ్యతను కేంద్ర మంత్రిగా తాను తీసుకుంటానని పేర్కొన్నారు. కిరాయిదారుల కుటుంబాలు చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉన్నారని వారి విషయమై జిల్లా కలెక్టర్ ఆర్డిఓ తో మాట్లాడి వారికి స్థలాలను ఇస్తే ఎంపీ నిధులతో భవన సముదాయం నిర్మించి బాధిత కుటుంబాలను ఆదుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, ఆర్డీవో రమేష్ బాబు, తాహసిల్దార్ వెంకటరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు నాయకులు దొంతరవేన రమేష్, బచ్చు శివకుమార్ పుప్పాల రఘు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ తో రోడ్డు పైకి వస్తే భారీ జరిమానా



**సుల్తానాబాద్, జనవరి 07(నినాదం):**
కేజీ వీల్స్ తో టాక్టర్లు రోడ్డుపైకి వస్తే భారీ జరిమాన విధించ డం జరుగుతుందని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ ట్రాక్టర్ల ఓనర్లు, డ్రైవర్లను హెచ్చరించారు. బు ధవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని స్థాని క పోలీస్ స్టేషన్ ఆవరణ లో ట్రాక్టర్ ఓనర్, డ్రైవ ర్స్ కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కా ర్యక్రమ నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ, కోట్లాదిరూపాయలతో నిర్మిం చిన రోడ్లపై కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు నడపడంద్వారా రోడ్లు చెడిపోతున్నాయని, ఇక ముందు కేజీ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్డుపైకి వస్తే భారీ జరిమాన విధించ డం జరుగుతుందని అన్నారు. అలాగే ట్రాక్టర్ల డ్రై వర్లు , ఓనర్లు మానేరు నుండి ఇసుక సరాఫర ను ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా చేసుకోవాలని అన్నారు.సమయ పాలన పాటించాలని, సమయం దాటిన తర్వాత ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు తప్పవని హె చ్చరించారు.ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, సంబంధిత అన్ని పేపర్స్ కలిగి ఉండా లని, లేనిపక్షంలో కేసులు నమోదు చేయ డం జరుగుతుందన్నారు. అనంతరం సుల్తానాబా ద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ లు మా ట్లాడుతూ... మానేరు వాగు పరిసర గ్రామాలలో అక్రమంగా ఇసుక దంపు లు ఏర్పాటు చేయవద్ద ని, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోనే ఇసుక ర వాణా జరగాలని వేరే ప్రాంతాలకు తరలి వెళ్తే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ట్రాక్టర్ యజ మానులు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 7 (నినాదం)** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీల సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు దండే విజయ్ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశంతో బుధవారం వనపర్తి జిల్లా అధ్యక్షులు దండే విజయ్ యాదవ్, జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దండే విజయ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగు పడాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయాలని, దీంతోపాటు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బీసీ వర్గాలకు న్యాయం జరగాలంటే, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే బీసీ సబ్ ప్లాన్ను చట్టబద్ధంగా అమలు చేయడమే ఏకైక మార్గమని అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, బీసీ సబ్ ప్లాన్ అమలు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి స్వామి, శివ, బండి మణికంఠ, ఎం.సంపత్, మధు, ఉషణ్,రామకృష్ణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చారకొండ బాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం ఆత్మహత్యాయత్నం



**జమ్మికుంట, జనవరి 7 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో గడ్డి మందు తాగి తన వ్యవసాయ భూమి వద్ద పడిపోయి ఉన్నారని తెలిపారు. రాత్రి 12 గంటల సమయంలో స్థానికులు గుర్తించి పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ మ్యాక్స్ కేర్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. సారంగపానికి ఇద్దరు కుమారులు ఉన్నారని ప్రస్తుతం వారు హైదరాబాదులో చదువుకుంటున్నట్లు తెలిసింది. ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్యాయత్నం చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్ రాసినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేస్తా అని మాట ఇచ్చి మరిచిపోయిన ఎమ్మెల్యే



**మునుగోడు, జనవరి 7 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం పాత తాలూకా ఆయన నాంపల్లి మండల కేంద్రంనీ రెవెన్యూ డివిజన్ చేసి బస్ డిపో ఏర్పాటు చేయాలి అని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పొనగంటి మహేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో1982లో పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే నాంపల్లి రెవెన్యూ డివిజన్ చెయ్యాలని గతంలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో 27 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసినప్పుడు మునుగోడు ఉప ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ గా చేస్తానని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోవడంతో సిగ్గుచేటు అని అన్నారు. అన్ని అర్హతలు ఉన్న నాంపల్లిని ప్రస్తుతం శాసనసభ సమావేశాలలో నాంపల్లి రెవిన్యూ డివిజన్ ప్రకటించి, నాంపల్లి మండల ప్రజలకి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల మళ్లీ నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితితో మాట్లాడి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

## ప్రేమ పేరుతో మైనర్ బాలికపై అత్యాచారం

**విజయవాడ,జనవరి7(నినాదం):** జిల్లాలోని చందర్లపాడు మండలం విపరింతలపాడులో ఒక మైనర్ బాలికపై అత్యాచారం జరిగింది. ప్రేమ పేరుతో అదే గ్రామానికి చెందిన జాషువా(21) అనే యువకుడు బాలికను మోసం చేశాడు. 14 ఏళ్ల మైనర్ బాలిక.. పక్క గ్రామంలో ప్రభుత్వ వసతీ గృహంలో ఉంటూ జడ్పీహెచ్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా సెలవులకు స్వగ్రామానికి వచ్చింది. అదే గ్రామంలో ఉంటున్న జాషువా అనే యువకుడు బాలికను ప్రేమిస్తున్నానంటూ మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. డిసెంబర్ 26న బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో చూసి అత్యాచారం చేశాడు. అనంతరం ఈ విషయం ఎవరికి చెప్పినా ఇద్దరు కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ చేస్తా అని బెదిరించాడు. బాలిక అనారోగ్యంగా ఉండటంతో ఆమె తల్లి ఏం జరిగిందని ప్రశ్నించగా అసలు విషయం చెప్పింది. తల్లిదండ్రులు గ్రామ పెద్దలను ఆశ్రయించగా అక్కడ రాజీ కుదరకపోవడంతో బుధవారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అనూస్ అకాడమీ హైస్కూల్లో విద్యార్థుల అద్భుత ప్రదర్శన



**వనపర్తి ప్రతినిధి, జనవరి 7 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని అనూస్ అకాడమీ హైస్కూల్ లో బుధవారం నిర్వహించిన 'ఎల్లో డే' కార్యక్రమంలో విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి 5వ తరగతి వరకు 300 పైగా విద్యార్థులు పాల్గొన్నారు. నేటి సమాజానికి అవసరమైన స్కిట్స్ విద్యార్థులు చేశారు. ఇందులో ట్రాఫిక్ రూల్స్, మొబైల్ అడిక్షన్, వ్యవసాయం, మోరల్ స్టోరీస్, నృత్య ప్రదర్శనలు ఘనంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ అనుజ్ఞ రెడ్డి, అరుణ రెడ్డి, స్వాతి రెడ్డి లు పిల్లల ప్రదర్శన, వారి భవిష్యత్తు గురించి వివరించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### - మల్లారం గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య



**మల్హర్, జనవరి 07(నినాదం);**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామంలో భూలక్ష్మ అనుకొని ఉన్న రోడ్డు మరమ్మతు పనులు గత రెండు రోజులుగా వేగవంతంగా చేపడుతున్న మల్లారం గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య, మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని అన్నారు ఇట్టి కార్యక్రమం లో మల్లారం యూత్ అధ్యక్షులు కల్వల రవి సాగర్, ముక్కన వేన ఐలయ్య,యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మంత్రి దేవేందర్, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## పరువు నష్టం కేసులో విశాఖ కోర్టుకు లోకేశ్

### -అనంతరం పార్టీ కార్యాలయంలో అర్జీల స్వీకరణ

**విశాఖపట్నం,జనవరి7(నినాదం):** సాక్షి దినపత్రిక మీద ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో బుధవారం క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. విశాఖపట్నం 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో ఈ విచారణ సాగింది. కేసు విచారణ నిమిత్తం నిన్న విశాఖపట్నం వెళ్లిన మంత్రి నారా లోకేష్ ఇవాళ జిల్లా కోర్టుకు హాజరై, సాక్షి తరఫు న్యాయవాదులు నిర్వహించిన క్రాస్ ఎగ్జామినేషన్కు సమాధానమిచ్చారు. ఈ కేసుకు సంబంధించి ఇది మూడోసారి జరిగిన క్రాస్ ఎగ్జామినేషన్ కావడం విశేషం. విచారణ అనంతరం, 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి కేసును ఈ నెల 21వ తేదీకి వాయిదా వేశారు. ఇలా ఉండగా, 2019లో 'సాక్షి' దిన పత్రికలో ప్రచురితమైన కథనంపై లోకేష్ కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సదరు కథనం తప్పులు, కుట్రతో కూడుకున్నదని, ఇది.. తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఉందని లోకేష్ తన పిటిషన్లో పేర్కొన్నారు. ఇందుకు లోకేష్ రూ.75 కోట్ల పరిహారం డిమాండ్ చేస్తూ కోర్టుకెక్కారు. ఈ కేసు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. పత్రిక యాజమాన్యం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సంబంధించినది కావడంతో మరింత ఆసక్తికరంగా మారింది. తదుపరి విచారణలో కేసు కీలక దశకు చేరుకోనుంది. కోర్టు పని మీద తాను విశాఖకు చేరుకున్న విషయాన్ని మంత్రి నారా లోకేష్ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అనంతరం విశాఖ పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు..